

For full details click here

ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు గారు మంగళగిరి కి చెందిన చల్లపల్లి శ్రీనివాసరావు గారికి **APMSIDC** చైర్మన్గా రావటం పట్ల ఆంధ్రప్రదేశ్ పద్మశాలీలు తరపున శాలువాతో సత్కరించడం జరిగింది వారు ముందు ముందు ఇంకా మంచి పదవులు అధిరోహించాలని పద్మశాలి  సామాజిక వర్గం అంతా మీ వెంటే ఉంటుందని మునగపాటి చెప్పటం జరిగింది వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన **(APPYS)** ప్రతినిధులు***26** జిల్లాల నుంచి వచ్చి వారికి శాలువాలతో సత్కరించడం జరిగింది
యువసేన సేవా కార్యక్రమాలకు ప్రశంస, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడి

పద్మశాలి ప్రముఖులు, ఏపీ మెడికల్ సర్వీసెస్ **&** ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన **(APPYS)** ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. **APMSIDC** ఛైర్మన్ గా పదవీభాద్యతలు స్వీకరించిన నేపథ్యంలో దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా పలకరించిన చిల్లపల్లి శ్రీనివాసరావు గారు.. యువసేన చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద పద్మశాలీలకు చేస్తున్న సేవను ప్రత్యేకంగా అభినందించారు. పేద పద్మశాలీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న *ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన**(APPYS)***కు ఎలాంటి సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన **(APPYS)** ప్రతినిధులు గోపిశెట్టి రామాంజనేయులు ఋషి, మునగపాటి రమేష్, పెనుగొండ శ్రీనివాసరావు, గోలి వంశీకృష్ణ, మునగాల గిరిధర్, శీరపు దుర్గాప్రసాద్, కప్పాల లక్ష్మణ్, తెడ్లపు అప్పారావు, బొడ్డు శ్రీనివాస్, సింగానమల నారాయణ, చదుళ్ల రంగనాథ్ తదితీరులున్నారు.

